# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society



**పద్మశ్రీ డా. శోభారాజు గారికి సమర్పించు**

## సవినయ సాదర అక్షర కుసుమార్చిత పత్రం

అన్నమయ్య కలం నుండి జాలువారిన తిరుమల వాసుని దివ్య సంకీర్తనం
మీ సుమధుర గళం నుండి వినడం ప్రవాసాంధ్రుల పూర్వజన్మ సుకృతం
మా హృదయాంతరాళల్లో ఇక ప్రవహిస్తుంది ఈ గానామృతం, నిరంతరం

నాలుగేళ్ళ లేత వయసులోనే రచానా వ్యాసంగం
పదహారేళ్ళ ప్రాయంలోనే రేడియోలో మీ గళం
పందొమ్మిదేళ్ళకే తిరుమల దేవస్థానం ప్రతిభా పురస్కారం
ఇరవై అయిదేళ్ళ కే జాతీయ సంగీత సభ నిర్వహణం
దేవదేవుని సృష్టిలో మీది కారణ జన్మం
మీరు అన్నమయ్య అంశతో జన్మించిన సరస్వతీ ప్రతిరూపం

అధ్యక్షులు అబ్దుల్ కలాం గారి అభినందనలు, ప్రధాని నరసింహారావు ప్రశంసలు
అన్న యన్. టి. ఆర్. గారి ఆశీర్వచనాలు, చిన జీయర్ స్వామిగారి మంగళ శాసనాలు
సత్య సాయి దివ్య దీవెనలు, మీ సిగలో సదా గుబాళించే కుసుమాలు

దేశ విదేశాల్లో వేలాది సంగీత సభలు, అంతటా అన్నమయ్య గాన వాహినీ ప్రవాహాలు
ఎన్నెన్నో పురస్కారాలు, మరెన్నో సత్కారాలు, మీ సంగీత సేవకు, సమాజ సేవకు దర్పణాలు
భారత ప్రభుత్వంచే పద్మశ్రీ ప్రధానం, మీ ప్రతిభకు ప్రభుత్వం కట్టిన పట్టం

'దివ్య మైన సంగీతంతో భావ కాలుష్య నిర్మూలన', ఎంతో అద్వితీయమైన, పవిత్రమైన ఆలోచన
'అన్నమయ్య భావనా వాహిని' సంగీతం మీ ఆయుధం, ఉపద్రవాల మూల కారణాల సంహరణ మీ ధ్యేయం
ప్రపంచ శాంతి చరిత్రలో ఇది మరో అధ్యాయం, వరిస్తుంది తప్పక మిమ్మల్ని విజయం

అందుకోండి ప్రవాసాంధ్రుల నీరాజనం, అందుకోండి **'అన్నమాచార్య గాన కోకిల'** బిరుదం
అందుకోండి తెలుగు కళా సమితి అభినందన మందార మాల

కలియుగ దైవం, శ్రీ వేంకటేశ్వర స్వామిమీ ధ్యేయం సాఫల్యం చేయాలని ప్రార్థిస్తూ,

సెప్టెంబర్10, 2010

**తెలుగు కళా సమితి,**

న్యూ జెర్సీ, యు. ఎస్. ఎ

రచన : ఉప్పల అనంత సుధాకర్